జనం కోసం..
అక్షర సమరం

# ఇదీ సంగతి

స్పెషల్ ఎడిషన్
Epaper.Edisangathi.com

సంపుటి: 4 - సంచిక: 172 | 16 ఫిబ్రవరి 2026 | సోమవారం | 4 పేజీలు



# మేయర్ పీఠం సామాన్య కార్యకర్తకు..

◆ కాంగ్రెస్‌తోనే సాధ్యం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

(నిజామాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి)

ఒక సామాన్య కార్యకర్తను మేయర్ పీఠంపై కూర్చోబెట్టడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి, నిజామాబాద్ ఎన్నికల ఇంచార్జి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా ఎన్నికైన బీసీ వర్గానికి చెందిన కూరగాయల ఉమారాణిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు."2005లో నిజామాబాద్ ఇంచార్జీగా ఉన్నప్పుడు మేయర్ పీఠాన్ని హస్తగతం చేసుకున్నాం.. మళ్లీ 20 ఏళ్ల తర్వాత అదే బాధ్యతతో వచ్చి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను క్లీన్ స్వీప్ చేయడం గర్వంగా ఉంది" అని ఉత్తమ్ పేర్కొన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ రెండేళ్ల ప్రజారంజక పాలనకు నిదర్శనమని, ఇవి కేవలం ఎన్నికలు కావని, ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఇచ్చిన 'రిఫరెండం' అని ఆయన అభివర్ణించారు. తెలంగాణ వ్యాప్తంగా వచ్చిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పుగా ఆయన అభివర్ణించారు. ఆదిలాబాద్ నుంచి గద్వాల వరకు, పరిగి నుంచి కోదాడ వరకు రాష్ట్రవ్యాప్తంగా 90 శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కాంగ్రెస్ గెలుచుకుంది.అలాగే ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా, ప్రజలు మాత్రం అభివృద్ధి వైపే నిలిచారని ఎద్దేవా చేశారు. పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తున్నామని వెల్లడించారు. సమస్యలు ప్రభుత్వ దృష్టికి వచ్చిన 24 గంటల్లోనే పరిష్కారం చూపుతున్నామని, గత పదేళ్ల పాలకులకు, తమకు ఉన్న తేడా ఇదేనని అన్నారు. నిజాం సాగర్, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి, నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులను యుద్ధప్రాతిపదికన చేపడతామన్నారు. 20, 21 ప్యాకేజీల పనులను వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా నుంచి రికార్డు స్థాయిలో వరి సాగు, కొనుగోళ్లు కాంగ్రెస్ హయాంలోనే జరుగుతున్నాయని గుర్తుచేశారు. మతం పేరుతో సమాజాన్ని చీల్చి రాజకీయ లబ్ధి పొందాలని చూసే పార్టీలకు తెలంగాణలో తావులేదని ఉత్తమ్ హెచ్చరించారు. ఇతర రాష్ట్రాల్లో పారిన పప్పులు ఇక్కడ ఉడకవని ప్రజలు తమ తీర్పు ద్వారా స్పష్టం చేశారని అన్నారు. ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన, నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన సామాన్య కార్యకర్త కూరగాయల ఉమారాణిని మేయర్ పదవికి ఎన్నుకోవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. నిజామాబాద్ కార్పొరేషన్లో తొలి పౌరురాలిగా బాధ్యతలు చేపట్టిన ఆమెను అభినందిస్తూ, నిజామాబాద్ ప్రజలకు ఆయన సెల్యూట్ చేశారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి, ఈ నగరాన్ని దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, నగర అధ్యక్షుడు బొబ్బిలి రామక్రిష్ణ, గడుగు గంగాధర్,తాహిర్ బిన్ హందాని, కేశ వేణు నరాల రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు ఓట్లేతో బీజేపీని చేజారిన మేయర్, డిప్యూటీ మేయర్




(నిజామాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి)

సోమవారం జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డిప్యూటీ మేయర్ స్థానాలను బీజేపీ మూడు ఓట్లు తేడాతో చేజారిపోయింది. మేయర్ గా స్రవంతి రెడ్డి  డిప్యూటీ మేయర్ గా బంటు రాము లు బీజేపీ నుంచి పోటీ చెయ్యగ మూడు వోట్ల తేడా తో ఓడి పోయారు బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తే కాంగ్రెస్ యంఐయం బిఆర్ యస్ లు ఏకం అయి మేయర్ డిప్యూటీ మేయర్ స్థానాలను దక్కించుకున్నాయి.

## బీజేపీని దెబ్బతీసేందుకు అనైతిక పొత్తులు

◆ నిజామాబాద్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటయ్యాయి
◆ త్వరలోనే ఈ ఫలితాన్ని తిరగరాస్తాం:..
◆ ఎంపీ ధర్మపురి అరవింద్ ధ్వజం

(నిజామాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి)



నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒక్కటయ్యాయని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మండిపడ్డారు. బీజేపీని దెబ్బతీసేందుకు సిద్ధాంతాలను పక్కనబెట్టి ఈ మూడు పార్టీలు అనైతిక పొత్తు పెట్టుకున్నాయని ఆయన ధ్వజమెత్తారు.సోమవారం  నగర మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ పార్టీ తీరును, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా-ఈ కారు రేసు వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్వకుంట్ల కుటుంబాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారని అరవింద్ ప్రశ్నించారు. ఒకవైపు విమర్శలు చేస్తూనే, మరోవైపు బీఆర్ఎస్ అభ్యర్థులను కాంగ్రెస్ వాహనాల్లో ఎక్కించుకుని తీసుకురావడం వెనుక ఉన్న మర్మమేమిటని ఆయన నిలదీశారు. ఎంఐఎం పార్టీ కాంగ్రెస్‌కు ఎందుకు మద్దతు ఇచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.ఈ ఎన్నిక ప్రక్రియలో కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించారని ఎంపీ ఆరోపించారు. "కొందరు పోలీసులు రాజకీయ రంగు పూసుకుని మరీ పనిచేశారనీ విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థిని కాంగ్రెస్ వ్యానులో కూర్చోబెట్టి తీసుకురావడంలో పోలీసుల హస్తం స్పష్టంగా కనిపిస్తోంది" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని విమర్శించారు.

**స్వల్ప తేడాతో విజయం.. ఇది శాశ్వతం కాదు**

బీజేపీ అభ్యర్థి స్రవంతి రెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థి కేవలం మూడు ఓట్ల స్వల్ప తేడాతో విజయం సాధించారనీ పేర్కొన్నారు.అలాగే ఎంఐఎం అభ్యర్థి, బీజేపీ అభ్యర్థి బంటు రాముపై గెలవడం వెనుక కాంగ్రెస్ వ్యూహం ఉందని విమర్శించారు. ఈ ఎన్నిక ఫలితం ముగిసిపోయిన అధ్యాయం కాదు. ఈ బాడీ గడువు ముగియక ముందే, ఈ ఫలితాన్ని రివర్స్ చేసి చూపిస్తాం. ప్రజాక్షేత్రంలో అక్రమ పొత్తులను ఎండగడతాం" అని అరవింద్ హెచ్చరించారు. గెలిచిన మేయర్, డిప్యూటీ మేయర్లకు ఆయన జఘు శుభాకాంక్షలు తెలిపారు.

జనం కోసం.. అక్షర సమరం

# ఇదీ సంగతి

స్పెషల్ ఎడిషన్

Epaper.Edisangathi.com

సంపుటి: 4 - సంచిక: 172 | 16 ఫిబ్రవరి 2026 | సోమవారం | 4 పేజీలు




# మేయర్‌గా ఉమారాణి

## ◆ డిప్యూటీ మేయర్‌గా సాల్మా తాహిసిన్

(జగదీష్ టేక్మాల్, ఇదీ సంగతి)

నిజామాబాద్ నగర నాలుగో మేయర్ గా ఉమారాణి ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్ గా సాల్మా తాహిసిన్ నియామకం అయ్యారు. మేయర్ అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ పార్టీ చివరి దాక ఉత్కంఠ కొనసాగించింది. గెలిచిన సభ్యుల ప్రమాణ స్వీకారం పూర్తి కాగానే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ మేయర్ అభ్యర్థి గా ఉమారాణి పేరును సీల్డ్ కవర్ లో నుంచి తీసి ప్రకటించారు. ఉమారాణి 49 డివిజన్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన తాహిసిన్ 52 డివిజన్ నుంచి యంఐయం అభ్యర్థి గా పోటీ చేసి గెలిచారు.. నిజామాబాద్ నగరమేయర్ పీఠం మహిళా జనరల్ అయింది. కానీ అనూహ్యంగా బీసీ మహిళా కు మేయర్ పీఠం దక్కింది. మొదట వ్యాపార వేత్త నరేందర్ రెడ్డి సతీమణి సమంత ను మేయర్ అభ్యర్థిగాభావించారు కానీ కార్పొరేటర్ ఎన్నికలో ఓడిపోయింది. కాంగ్రెస్ నుంచి 17 మంది కార్పొరేటర్లు గెలిచారు కానీ మ్యాజిక్ ఫిగర్ కోసం 14 స్థానాలు గెలిచిన యంఐయం మద్దతు కూడగట్టారు. మరో బిఆర్ ఆర్ యస్ సభ్యుడు మద్దతూ సైతం కాంగ్రెస్ కు ఇవ్వడంతో మెజార్టీ మార్క్ ను కాంగ్రెస్ దాటింది 28 మంది కార్పొరేటర్లు ముగ్గురు ఎక్స్ అఫిషియో బలం తో మేయర్ పీఠం చేరువైన బీజేపీ సంఖ్యా బలం లో వెనుకబడింది. 34 మంది సభ్యులతో కాంగ్రెస్ సులువుగా మేయర్ స్థానం దక్కించుకుంది 2005 తర్వాత కాంగ్రెస్ మేయర్ పీఠం దక్కించుకుంది ......ఇద్దరు కార్పొరేటర్ల పేర్లు తెరమీదికి వచ్చాయని సమాచారం. 21 49 డివిజన్ కార్పొరేటర్ల పేర్లు తెర మీదికి వచ్చాయి. 21 కార్పొరేటర్ పంచరెడ్డి లలితా 49 డివిజన్ నుంచి కూరగాయల ఉమా రాణి లు గెలిచారు. వీరిలో మున్నారు కాపు కు చెందిన లలిత పంచరెడ్డి చరణ్ సతీమణి .చరణ్ సుదీర్ఘ కాలంగా యన్ యస్ యూ ఐ యూత్ కాంగ్రెస్ ల్లో పని చేసారు. ఆయనకు కార్పొరేటర్ టికెట్ ఇచ్చే విషయంలోనూ మహేష్ తీవ్ర ఒత్తిళ్ల ను సైతం పక్కు పెట్టారు. అనేక ప్రతికూల పరిస్థితులను అధిగమించి గెలిచారు. నగరంలో బలమైన సామజిక వర్గంగా ఉన్న మున్నారు కాపు లకు అవకాశం ఇవ్వాలనే డిమాండ్ సీనియర్ నేతల్లోఉంది మరో వైపు ఉమారాణి భర్త కరాటే రమేష్ సైతం సుదీర్ఘ కాలంగా పార్టీ లో పనిచేస్తున్నారు అదీగాక పీసీసీ చీఫ్ మహేష్ తో నాలుగున్నర దశాబ్దాలుగా దోస్తాని ఉంది. అందుకే మహేష్ కూడా ఆయన వైపు మొగ్గు చూపే ఛాన్స్ లేకపోలేదు అదీ గాక ఇప్పటిదాకా ముదిరాజ్ సామజిక వర్గం కు కీలక మైన అవకాశాలు కూడా రాలేదని మేయర్ అవకాశం ఆ వర్గం కు ఇస్తే కొత్త సామజిక ప్రయోగం చేసినట్లు అవుతుందనే వాదన కూడా పార్టీ వర్గాల్లో ఉండే అదీగాక ముదిరాజ్ వర్గానికి లోకసభ పరిధి లో ఎక్కడా కీలక పదవి సర్దుబాటు చేసే పరిస్థితి లేకుండా పోయింది నగరంలో ముదిరాజ్ ల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఉమారాణి పట్టం కట్టింది.

## మేడారం జాతరలో కోవా బన్ను వ్యాపారిని వేధించిన నకిలీ జర్నలిస్టులను వెంటనే శిక్షించాలి

(నిజామాబాద్, ఇదీ సంగతి)

ఇటీవల మేడారం జాతరలో చోటు చేసుకున్న ఘటనను నిజామాబాద్ జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ తీవ్రంగా ఖండించింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఒక సాధారణమైన చిరు వ్యాపారి అయినటువంటి ముస్లిం యువకుడు షేక్ శైక్షా వలిని మతోన్మాదులు యూట్యూబ్ ఛానల్ పేరుతో దీంట్లో నాసిరకం పదార్థాలు ఉన్నాయని, జీహాద్ ఫుడ్ అని వేధిస్తూ ఆ యొక్క వ్యాపారిని అగౌరవ పరుస్తూన్న నకిలీ జర్నలిస్ట్ వెంటనే శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మతవిద్వేశంతో రెచ్చగొడుతున్నటువంటి ఫేక్ జర్నలిస్టులపై రాష్ట్ర డి.జి.పి, పోలీసు శాఖ తగిన చర్య తీసుకోవాలని జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు కోరారు. ఈ



కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ పులి జైపాల్, షేక్ హుస్సేన్, అన్వర్ అలీ, సలీం, పండరి తదితరులు పాల్గొన్నారు.

జనం కోసం.. అక్షర సమరం

# ఇదీ సంగతి

సంపుటి: 4 - సంచిక: 172 | 16 ఫిబ్రవరి 2026 | సోమవారం | 4 పేజీలు





# కొలువుదీరిన పాలకవర్గాలు



(సూరన్నగారి నర్సాగౌడ్, ఇదీ సంగతి)





నిజామాబాద్ కార్పొరేషన్ తో పాటు జిల్లాలో ఆయా మున్సిపాలిటీ ల్లో కొత్త పాలక మండళ్లు సోమవారం కొలువు దీరాయి. ఫలితాలు వచ్చాక క్యాంపు లకు వెళ్లిన అభ్యర్థులు నేరుగా మున్సిపల్ కార్యాలయాలకు వచ్చారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి మున్సిపల్ కార్పొరేషన్ లో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లతో పాటు ఎక్స్ అఫిషియో సభ్యుల హోదాలో ఎం.పీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు హాజరు అయ్యారు . దీనిని దృష్టిలో పెట్టుకొని ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా ఏర్పాట్లచేసారు . నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలలో స్పెషల్ మీటింగ్ లు మొదలు అయ్యాయి . ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు జరుగకుండా ఆయా మున్సిపాలిటీల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు . ఉదయం 11.00 గంటలకు ప్రత్యేక సమావేశం ప్రారంభం కాగానే , నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో స్పెషల్ ఆఫీసర్లు ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా మధ్యాహ్నం 12.30 గంటలతర్వాత మేయర్/డిప్యూటీ మేయర్, ఛైర్మన్/వైస్ ఛైర్మన్ల ఎన్నిక జరగ నుంది త. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా మేయర్/డిప్యూటీ మేయర్, ఛైర్మన్/వైస్ ఛైర్మన్ల ఎన్నిక జరుగనుంది.

## నిజామాబాద్ మేయర్ పీఠం మాదే: ఎంపీ ధర్మపురి అరవింద్ ధీమా

(నిజామాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి)

నిజామాబాద్ నగరపాలక సంస్థపై కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల నేపథ్యంలో నగరంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.."నిజామాబాద్ కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకుంటుంది. ఒకవేళ నేడు అది సాధ్యపడకపోయినా, రాబోయే ఈ ఐదేళ్ల కాలంలో ఎప్పుడైనా మేయర్ పీఠాన్ని దక్కించుకుంటాం. అవసరమైతే ఈ విషయంలో బాండ్ పేపర్ రాసిచ్చేందుకైనా సిద్ధం" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. శిబిరం నుంచి నేరుగా మున్సిపల్ కార్యాలయానికి.. మేయర్ ఎన్నికల వ్యూహంలో భాగంగా ఇన్నాళ్లూ రహస్య శిబిరంలో ఉన్న బీజేపీ కార్పొరేటర్లు సోమవారం ఉదయం నగరానికి చేరుకున్నారు. ఎంపీ ధర్మపురి అరవింద్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారీలు స్వయంగా కార్పొరేటర్లను ప్రత్యేక బస్సులో మున్సిపల్ కార్యాలయానికి తీసుకువచ్చారు. కార్పొరేటర్లతో కలిసి కార్యాలయానికి చేరుకున్న నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం కోలాహలంగా మారింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

